వాస్తవాలు పలుకు
DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 09-06-2026

## మేడారంలో పారిశుధ్యంపై నిర్లక్షమెందుకో..?

- చెత్త,చెదారం దుర్వాసనలో భక్తులు ఇబ్బందులు
- అడవంతా అస్తవ్యస్థంగ మారినా పట్టింపులేదా



2





# ప్రజాసమస్యలపై పరిష్కారమె లక్షంగా పనులు!!

## వేసవిలో తాగునీటి ఎద్దడిరాకుండా పనులు

2

- సీజనల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు
- జిల్లాకె ఆదర్శంగా నిలుస్తున్న లింగాల జిపి
- సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ సేవలు జిల్లాకె కీర్తి,ప్రతిష్ట

ఈ గ్రామాలు జీల్లాలోనె ఆదర్సంగా నిలిచెవిధంగా ఉన్నాయి,శతాబ్దాలకాలంగా బాహ్య ప్రపంచానికె దూరంగా ఉన్నవి అలాంటిది ఇటీవల జరిగిన స్థానిక సంసంథల ఎన్నికల్లో కాంగ్రేసు పార్టి ఘనవిజయం సాధించి సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ ను గెలిపించారు.అతను గ్రామాలభివృద్ధికి శ్రీకారం చుట్టారు లింగాల పంచాయి తీలొని ప్రతీవార్డులో ప్రజలకు నిత్యం ఉపయెగపడె పనులను చేపిస్తున్నారు. తాగునీరు, ఆరోగ్యం, ఉపాదిపనులు దోహద పడుతున్నవి పారిశుద్య పనులు చేపడుతున్నారు. వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పిస్తు మజ్జిప్యాకేట్లు పంపిణీచేయించారు.

ఏటూరునాగారం క్రైం డి డి 9వార్త జూన్ 08



4

## నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్ల పైకఠిన చర్యలు

- మండల వ్యవసాయశాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్
- హెచ్ టి కాటన్ నీ నిషేధించబడిందని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు
- ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు



4

## లక్ష్మీదేవి పేటలో ముమ్మరంగా బడిబాట కార్యక్రమం

ఇంటింటా బడిబాట ప్రచారం





# ప్రజాసమస్యలపై పరిష్కారమె లక్షంగా పనులు..!!

- **వేసవిలో తాగునీటి ఎద్దడిరాకుండా పనులు**
- **సీజనల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు**
- **జిల్లాకె ఆదర్సంగా నిలుస్తున్న లింగాల జిపి**
- **సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ సేవలు జిల్లాకె కీర్తి,ప్రతిష్ట**

**ఏటూరునాగారం క్రైం**
**డి డి 9వార్త జూన్ 08**

ఈ గ్రామాలు జీల్లాలోనె ఆదర్సంగా నిలిచెవిధంగా ఉన్నాయి,శతాబ్దాలకాలంగా బాహ్య ప్రపంచానికె దూరంగా ఉన్నవి అలాంటిది ఇటీవల జరిగిన స్థానిక సంసంథల ఎన్నికల్లొ కాంగ్రేసు పార్టి ఘన విజయం సాధించి సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ ను గెలిపించారు.అతను గ్రామాలభివృద్ధికి శ్రీకారం చుట్టారు లింగాల పంచాయితీలొని ప్రతీవార్డులొ ప్రజలకు నిత్యం ఉపయెగపడె పనులను చేపిస్తున్నారు.తాగు నీరు,ఆరోగ్యం, ఉపాదిపనులు దోహద పడుతున్నవి పారిశుద్య పనులు చేపడుతున్నారు. వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పిస్తు మజ్జిప్యాకేట్లు పంపిణీచేయించారు.పనులను సందర్శించి పరశీలిస్తున్నారు.ఇటీవల లింగాలలొ జరిగిన ప్రజాదర్బారులొ సమస్యలపై అర్జీలు సమర్పంచమని కలెక్టర్ కోరగా ఏమిలేవని అన్ని సర్పంచునె పరిస్కరిస్తున్నారని మహిళలు, యువకులు, వృద్ధులు తెలపడంతొ కలెక్టర్,ఎస్పీ ఆశ్చర్య పోయరు పైన సీతక్క మంజూరిచేస్తుంది.ఇక్కడ సర్పంచు ఉన్నారు అనితెలపడంతొ హర్షం వ్యక్తం చేశారు. లింగాల పరిది గ్రామాలు జిల్లాలోనె టాప్ మోస్టుగా నిలిచేవిధంగా పనులు జరుగుతున్నవి సర్పంచు సేవలు జిల్లాలోనె తలమానికంగా నిలవడం కీర్ధీ, ప్రతిష్టలు వస్తున్నాయి అభివృద్ది అంటె ఇదేనేమొ అనెవిధంగా చేస్తున్నారు.సర్పంచు, పంచాయితీకార్యదర్శి మోడెంరమేష్ కూడ తనవంతు బాద్యతగా ప్రజలకు సేవబందిస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారు.



# మేడారంలో పారిశుధ్యంపై నిర్లక్షమెందుకో..?

- **చెత్త,చెదారం దుర్వాసనలొ భక్తులు ఇబ్బందులు**
- **అడవంతా అస్థవ్యస్థంగ మారినా పట్టింపులేదా**
- **ఇలాగె ఉంటె భక్తలకు వ్యాథులు ప్రబలె అవకాశం**
- **అటవీశాఖ అప్రమత్తత ఏది?**

**ఏటూరునాగారం క్రైం**
**డి డి 9 వార్త జూన్ 08**

లక్షలాది మందిభక్తులు సందర్శించె మేడారం పారిశుద్యమయంగా మారింది భక్తులు దేవతల దర్సనం అనంతరం వంటా,వార్పు చేసెందుకు విడిది చేసెందుకు చెట్లకిందకు చేరుతున్నారు.అక్కడమాత్రం చెత్త, చెదారం ప్లాస్టిక్ భూతం వలె పేరుకుపోయింది దీనిపై నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు మేడారాన్ని సందర్శించి అడవులను పరశీలిస్తె తెలుస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడిచెత్త అక్కడె ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు విస్తర్లు,దారుణంగా వదిలివేశారు పారిశుద్యపనులు చేపట్టవలసిన గ్రామపంచాయితీ కార్యదర్శి మా విషయం కాదని ఆటవీశాఖదని వీల్లు మాది కాదని,ఇద్దరి మద్యలొ భక్తులు విషయంను నిర్లక్షంగ వదిలివేశారు.ఈ సమస్యను గాలికొదిలినట్లు వ్యవహరిస్తున్నారనె విమర్సలు వస్తున్నాయి జిల్లాకలెక్టర్ దృష్టిపెట్టి నిర్లక్షపు అధికారులపై చర్యలు చేపట్టి పారిశుద్య పనులను చేయించె విదంగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.భక్తులు ఆరోగ్యం కాపాడటంలొ పట్టింపేదని ప్రశ్నిస్తున్నారు.



# ఎన్ఎస్ యుఐ, ఆధ్వర్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి దిష్టి బొమ్మ దహనం

**డిడి9వార్త / రామగుండం జూన్ 9:**



నీట్ యూజీ 2026 పరీక్ష పత్రం,

ఎస్ఎస్సిజిడి, పరీక్షా నిర్వహణలో లోపం,

సీబీఎస్ఈ,క్లాస్ 12 బోర్డు పరీక్ష మార్కుల గోల్మాల్ నిరసిస్తూ ఖని ప్రధాన చౌరస్తాలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం....ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మరియు ఎన్ ఎస్ యు ఐ,రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకటస్వామి నేతృత్వంలో పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో నీట్ యూజీ 2026 పరీక్ష పత్రం లీక్,

ఎస్ఎస్సిజిడి, పరీక్షా నిర్వహణలో లోపం,సీబీఎస్ఈ, క్లాస్ 12 బోర్డు పరీక్ష మార్కుల గోల్మాల్ నిరసిస్తూ విద్యార్థులకు భరోసాగా ఖని ప్రధాన చౌరస్తాలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు..ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ,నాయకులు ఉదయ్ రాజ్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు అయినటువంటి విద్యార్థుల జీవితాలతో కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం చెలగాటాలు ఆడుతుందని ధ్వజమెత్తారు.... నీట్ 2026 ప్రశ్న పత్రం లీక్ కావడం వల్ల 20 లక్షల మంది విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రుల ఆశలు ఆవిరి అయిపోయాయని, చిన్ననాటి నుండి డాక్టర్ అయ్యి సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో లాంగ్ టర్మ్ కోచింగ్లు తీసుకుంటూ నిద్ర ఆహారాలు మానుకొని రోజుకు 12 గంటలు చదువుకుంటూ నీటి పరీక్ష రాసి క్వాలిఫై అయ్యామని సంతోషపడేలోపే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నీటి పరీక్ష రద్దు అయిందా అనే విషయం తెలుసుకొని లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని తెలిపారు, 2024 లో కూడా జరిగినటువంటి నీటి పేపర్ లీక్ బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం యావత్ వైద్య విద్యార్థుల లోకానికి వారి భవిష్యత్తుపై నమ్మకం లేకుండా చేసిందని ఈ మానసిక వేదనని తట్టుకోలేక సుమారు 12 మంది ఆత్మహత్య చేసుకొని చనిపోవడం కేంద్ర ప్రభుత్వ నాయకత్వానికి సిగ్గుచేటు.....సి బి ఎస్ ఈ,క్లాస్ 12 బోర్డు పరీక్షల అనంతరం మార్కుల విషయంలో జరిగినటువంటి గోల్మాల్ సీబీఎస్ఈ విద్యార్థులను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందనీ, ఓ ఎస్ ఏం,ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానం టెండర్ గోల్మాలు చేసి గతంలో తెలంగాణ విద్యార్థుల జీవితం తోటి చెలగాటమాడినటువంటి గ్లోబెరీనా కంపెనీకి టెండర్ మంజూరు చేయించి మార్కుల గోల్మాల్ కు మరొకసారి ప్రాణం పోసారని ధ్వజమెత్తారు., విద్యార్థులు తమ మార్కుల పట్ల అనుమానంతో ఆన్సర్ షీట్ రివాల్యుయేషన్ కి అప్లై చేసుకుంటే వారి ఆన్సర్ షీట్లు కాకుండా మరొకరి ఆన్సర్ షీట్లు రావడం, కరెక్టు ఆన్సర్లకు కూడా తప్పు అని నిర్ధారించడం, ఎక్కువ మార్కుల జవాబులకు తక్కువ మార్కులు వేయడం, కాళీ జవాబు పత్రాలు రావడం, టెక్నికల్ గ్లిచ్చుల వల్ల సీబీఎస్ఈ పోర్టల్ సరిగా పనిచేయకపోవడం, సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్ చేయకపోవడం ఈ నిర్లక్ష్యపూరితమైనటువంటి వ్యవహారాల వల్ల విద్యార్థులు రెండు సంవత్సరాలు కష్టపడి చదువుకొని ప్రయోజనం లేకుండా పోయిందని విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రుల ఆశలు నీరుగారిపోయాయని ధ్వజమెత్తారు..ఎస్ఎస్సిజిడి,2026 పరీక్ష నిర్వాహన విధానంలో తీవ్రమైన లోపాలు చోటు చేసుకోవడం వల్ల మరియు నార్మలైజేషన్ ఫార్ములా విధానం సరిగ్గా అమలు చేయకపోవడం వల్ల, పరీక్ష కేంద్రాల గురించి పరీక్ష రోజు వరకు కూడా స్పష్టీకరణ లేకపోవడం వల్ల, నిర్ణయించిన సమయానికి పరీక్ష ప్రారంభ కాకపోవడం ,పరీక్ష సమయానికి ఎగ్జామ్ పోర్టల్ సరిగ్గా పని చేయకపోవడం, ఎగ్జాం సెంటర్లో మాస్ కాపి జరుగుతున్న వీడియోలు లవ్వడం, నార్మలైజేషన్ ఫార్ములా విధానాన్ని అందరు విద్యార్థులకు సరిగ్గా అమలు చేయకపోవడం వల్ల కొందరికి ఎక్కువ మార్కులు మరికొందరికి తక్కువ మార్కులు రావడం పరీక్షకు హాజరైన యావత్ విద్యార్థులను మరి వాళ్ళ కుటుంబ సభ్యులను తీవ్ర మనస్థాపానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని దీనికి కారణం కేంద్ర విద్య శాఖలో సమర్థమైనటువంటి పాలన లేకపోవడం అని మండిపడ్డారు..2024 లో నీట్ పరీక్ష పత్రం లీక్ అయినప్పుడు ( ఎన్ టి ఏ )నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వ్యవస్థ మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమగ్ర విచారణ చేపట్టి నిందితులపై నేటి వరకు కూడా కఠినమైనటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల 2026 లో కూడా నీట్ పేపర్ మళ్లీ లీక్ అవ్వడం జరిగిందని దీనికి పూర్తిగా నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి యావత్ విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పి తాను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్నటువంటి రోజుల్లో ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని ఎన్ ఎస్ యు ఐ,తరపున హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో నగరపాలక అధ్యక్షులు బొంతల రాజేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోంతి వంశీ కృష్ణ, లావుడియా సాయి తేజ, కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు ,సీనియర్ నాయకులు, ఇతర విభాగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ కార్యాలయంలో ఆర్ టి ఐ ఆక్ట్ ద్వారా బయటపడుతున్న అనుమానాస్పద అంశాలు

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 9:**



సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా పొందిన హక్కును వినియోగించుకొని సామాజిక కార్యకర్త పెద్దపల్లి జిల్లా డీఈఓ కార్యాలయంలో జిల్లాలోని, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పలు కీలక రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూరుగు వంశీకృష్ణ, సార్ల ఉదయ్, ఎండి. నిజాం మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలల అనుమతులు, గుర్తింపులు, నిర్వహణ విధానాలు, నిబంధనల అమలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల అనుమతులు, భవన భద్రతా ధృవపత్రాలు, శానిటేషన్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, విద్యార్థుల నమోదు వివరాలు వంటి అంశాలలో అనేక సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయా? సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? లేదా అనే విషయాలపై పూర్తి సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా రంగంలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, నిర్లక్ష్యం జరిగినా వాటిని ప్రజల ముందుకు తీసుకువచ్చి బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాడతామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందేనని, విద్యా రంగంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బూరుగు వంశీకృష్ణ, సార్ల ఉదయ్, ఎండి. నిజాం తదితరులు పాల్గొన్నారు.ఆర్టీఐ చట్టం గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్ ) ప్రతి పౌరునికి ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే శక్తివంతమైన చట్టమని సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక ముఖ్యమైన సాధనమని ఆయన అన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా పొందాలని సూచించారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని బూరుగు వంశీకృష్ణ కోరారు.



# గోదావరిఖనిలో జిల్లా ఇంచార్జ్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా టి ఆర్ ఎస్ జెండా పండుగ

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 9:**

గోదావరిఖని గంగానగర్‌లో తెలంగాణ రక్షణ సేన (తెరాస ) జెండా పండుగ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బోడ జనార్ధన్ , జెబీసీ సీఐ సభ్యులు రియాజ్ అహ్మద్ , రాష్ట్ర మహిళా నాయకురాలు మరియు నియోజకవర్గ అబ్జర్వర్ పడాల మనోజ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉచిత విద్య, ఉచిత వైద్యం లక్ష్యాలతో ప్రజల ముందుకు వస్తున్న కల్వకుంట్ల కవితక్క నాయకత్వంలోని తెలంగాణ రక్షణ సేనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ప్రజలు పార్టీని ఆశీర్వదించి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కొమరయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ అందే సదానందం, పెద్దపల్లి ఇంచార్జ్ హారిక రావు, హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆరెల్లి పోచం , బాకి నాగరాజు, దుర్గం లక్ష్మణ్ , రాజేష్ , సాయి కృష్ణ, శ్యామ్ వేణు, సాయి, రామస్వామి, అబ్బాస్, సదానందం, శ్రావణ్, చిరుహాసన్, ఆంజనేయులు, జ్యోతి అక్క, సామ్రాట్ రత్నాకర్, సూరిబాబు, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, రాజు, మహేష్, చంద్రయ్య, రాజయ్య, శంకర్ యాదవ్, అజయ్, సురేష్, వంశీకృష్ణ, నర్సింగ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ ఆశయాలు చిరస్మరణీయం: ఎంపీ కడియం కావ్య

**జనగామ జూన్ 8 (డిడి 9 వార్త ) బ్యూరో**



హనుమకొండ అశోక జంక్షన్‌లో నిర్వహించిన ప్రముఖ కార్మిక నాయకుడు, సీనియర్ కమ్యూనిస్టు యోధుడు బీఆర్ భగవాన్ దాస్ 96వ జయంతి వేడుకల్లో వరంగల్ ఎంపీ Dr. కడియం కావ్య పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు, గుడిసెవాసులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం భగవాన్ దాస్ జీవితాంతం పోరాడారని కొనియాడారు. సాగునీటి వసతులు, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. భగవాన్ దాస్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సేవలో ముందుకు సాగుతున్నామని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ఉద్యమాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు ప్రజాస్వామ్య, లౌకికవాద విలువల పరిరక్షణ కోసం సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.



# నీటి వృథా నివారణకు సర్పంచ్ చర్యలు

**జనగామ జూన్ 8 (డిడి 9 వార్త) బ్యూరో**

లింగాలఘన్ పూర్ మండలం నెల్లుట్ల గ్రామ జాతీయ రహదారిపై గ్రామపంచాయతీ తాగునీటి పైప్‌లైన్ లీకేజీతో నీరు వృథాగా ప్రవహిస్తుండటంతో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి అనిల్ రాజ్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, హైవే సూపర్వైజర్, నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ కేర్ టేకర్, నైట్ వాచ్ మెన్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- **ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి**

**ములుగు, జూన్ 8, డీ డీ 9 వార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల కేర్ టేకర్ (వార్డెన్), నైట్ వాచ్మెన్ పోస్టులకు ములుగు జిల్లా విద్యాశాఖ దరఖాస్తుల ఆహ్వానిస్తుంది. అర్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేర్ టేకర్ కం వార్డెన్ పోస్టుకు డిగ్రీ విత్ బీఈడీ లేదా డీఈడీ విద్యార్హత, వాచ్ మెన్ పోస్టుకు పదవ తరగతి చదివి ఉండి ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీలో శిక్షణ పొంది ఉండాలని ఆయన తెలిపారు. రెండు పోస్టులకు కూడా మహిళలే దరఖాస్తు చేసుకోవాలని, ఈ దరఖాస్తులు ఈనెల 9 వ తేదీ నుండి 16 వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సెలక్షన్ కమిటీలో మండల విద్యాశాఖ అధికారి కన్వీనర్గా, సభ్యులుగా మండల తహసిల్దార్, ఎంపీడీవోలు ఉంటారని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే మహిళలు 25 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, ఎ సి, ఎస్ టి, బీసీలకు ఐదు సంవత్సరాల సడలింపు ఉంటుందని డిఈవో పేర్కొన్నారు.




# లక్ష్మీదేవి పేటలో ముమ్మరంగా బడిబాట కార్యక్రమం

**ములుగు, జూన్ 8,**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహకాలను తల్లిదండ్రులకు వివరిస్తూ విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారు.





# రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**డిడి9వార్త / రామగుండం జూన్ 9:**

రామగుండం కార్పొరేటర్లు , ప్రజా ప్రతినిధులు , అన్ని విభాగాల అధికారులు , సిబ్బంది ,ఆర్ పి లు సమన్వయంతో పని చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని రామగుండం నగర డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1. 2, 3, 4, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33 , 34 డివిజన్ లకు సంబంధించిన క్లస్టర్ లెవెల్ వార్డు సభ ఎన్ టి పి సి పిటీఎస్ లోని కాకతీయ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులకు అందేలా చూడాలని అన్నారు. నగరాన్ని స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఎం ఎల్ ఏ ,మేయర్ తో సహా వార్డు బాట పట్టడం జరిగిందని అన్నారు. గత రెండు నెలలుగా ఉదయం 6 గంటలనుండి వార్డుల్లో తిరుగుతూ స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ విపత్తు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సెల్ ఫోన్ కారణంగా పిల్లలు చెడిపోతున్నారని, వ్యసనాల బారిన పడి దారి తప్పుతున్నారని అన్నారు.పోలీస్ అధికారుల సూచనలను తల్లి దండ్రులు సీరియస్ గా తీసుకొని తమ పిల్లలు ఏమి చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని అన్నారు .

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రుతుపవనాల ప్రభావానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. వరదలు రాకుండా నీళ్లు సాఫీగా ప్రవహించేలా కాలువల్లో పూడిక తొలగించామని అన్నారు.రోడ్లపై గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నీళ్లు ఎక్కడా నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శిథిలావస్థకు చేరిన కట్టడాలు తొలగిస్తామని అన్నారు.అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి నీళ్లు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలని సూచించారు. దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించి 2016 నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా విభజించాలని కోరారు. తడి చెత్త,పొడి చెత్త,సానిటరీ చెత్త, ఎలక్ట్రానిక్ వస్తువులను వేర్వేరుగా విభజించి ఇవ్వాలనే అన్నారు. సర్ లో భాగంగా ఓటరు జాబితా మాపింగ్ ప్రక్రియ జూన్ 15 వరకు పూర్తి చేయాలని అన్నారు. వరద ప్రభావం నివారించడానికి అలాగే భూ గర్భ జలమట్టం పెరగడానికి నీటి కన్జర్వేషన్ చర్యలు చేపట్టి ఇంకుడు గుంతలు నిర్మించాలని అన్నారు. అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. విద్యుత్ శాఖకు సంబందించి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తామని అన్నారు.వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు అన్వేషించి జాబితా తయారు చేసుకోవడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ముడుత రమేష్ అరైవ్ అలైవ్ , ట్రాఫిక్ నిబంధనలు వివరించడంతో పాటు తల్లి దండ్రులు తమ పిల్లల అలవాట్లపై నిఘా ఉంచాలని సూచించారు.రామగుండం ఎం ఆర్ ఓ రవీందర్ ఓటరు జాబితా సర్ పై అవగాహన కల్పించారు. తమ ఓట్లు పోతాయని అపోహ పడవద్దని అన్నారు. అంటువ్యాధులు అరికట్టడం, జాగ్రత్తలు తీసుకోవడంపై వైద్య ఆరోగ్యశాఖ అధికారి అతుల్య అవగాహన కల్పించారు. అంగన్ వాడీ కార్యకలాపాలపై ఐ సి డి ఎస్ సి డి పి ఓ ఆలేఖ్య పటేల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ, పోలీస్ , రెవిన్యూ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్ల పైకఠిన చర్యలు

- **మండల వ్యవసాయశాఖ అధికారి పసునూరి వినయ్‌కుమార్**

**బోనకల్,జూన్08,(డీడీ9 వార్త):**

నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్ల పైకఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్‌కుమార్ డీలర్లను హెచ్చరించారు,

సోమవారం మండలంలోని పలు విత్తన దుకాణాల్లో సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ తో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిస్ లు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు.విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు, పిసిలు కలిగి ఉండాలని మరియు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,డీలర్లులందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు.హెచ్ టి కాటన్ నీ నిషేధించబడిందని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి లేదా పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు . ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.









# నేడు బట్టి విక్రమార్క పర్యటన

- సభా ఏర్పాట్లు పరిశీలించిన కడియం శ్రీహరి, కలెక్టర్

జనగామ,జూన్ 8(డిడి9 వార్త) బ్యూరో

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు. చిల్పూర్ మండలం పల్లగుట్టలో నిర్వహించే బహిరంగ సభతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నియోజకవర్గంలో రూ.60.62 కోట్ల వ్యయంతో నిర్మించిన, నిర్మించనున్న మొత్తం ఏడు విద్యుత్ సబ్‌స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యల్లో అధిక భాగం పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలు, రైతులకు పిలుపునిచ్చారు.

# చిమ్మచీకటిలోనే రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిల్లు

- కాలనీలు బస్తీలో వీధి దీపాలు వెలగక చీకట్లోనే రాకపోకలు
- ప్రధాన రహదారులు, కూడళ్లలో సైతం వెలగని వీధి దీపాలు
- పట్టించుకొని అధికార యంత్రాంగం
- సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి పత్రాలను సమర్పించి కోరిన
- కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధి క్రాంతి వర్మ

రాజేంద్రనగర్ జూన్ 08 డిడి 9 వార్త




రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడం ,ఉన్నవి కూడా నెలల తరబడి వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధి క్రాంతి వర్మ తెలిపారు.ఈ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్‌తో పాటు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలను సమర్పించారు. డైరీ ఫారం-రాజేంద్రనగర్, హనుమాన్‌నగర్-ఓఆర్ఆర్, బుద్వేల్-కిస్మత్‌పూర్, ఉప్పరపల్లి,హైదర్‌గూడ, జనప్రియ,నలంద కాలనీ తదితర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో చీకటి నెలకొంటోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఎక్స్‌టెన్షన్ నుంచి 294వ పిల్లర్ వరకు ఉన్న రహదారిపై తగినంత వెలుతురు లేక ప్రమాదాలు జరిగే అవకాశం పెరిగిందన్నారు.అలాగే మానస హిల్స్ చౌరస్తా, రాజేంద్రనగర్ చౌరస్తా, ఎక్స్‌టెన్షన్ చౌరస్తా, బుద్వేల్-కిస్మత్‌పూర్ జంక్షన్‌లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో చీకటి కారణంగా ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం వేల కోట్ల నిధులు ఇచ్చింది

- కిషన్ రెడ్డిపై సీఎం వ్యాఖ్యలు అనుచితం
- బీజేపీ గోల్కొండ జిల్లా ప్రభారి,గోషామహల్ ఇన్‌చార్జ్ వై.శ్రీధర్

రాజేంద్రనగర్ జూన్ 08 డిడి 9 వార్త

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం గత కొద్ది కాలంలోనే వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, అలాంటప్పుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని బీజేపీ గోల్కొండ జిల్లా ప్రభారి,గోషామహల్ ఇన్‌చార్జ్ వై.శ్రీధర్ అన్నారు.

ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు ఆయన స్పందించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందించిన నిధుల వివరాలను ప్రజల ముందుంచాలని నిర్ణయించామని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం రూ.10,000 కోట్లు,అమృత్ 2.0 పథకం కింద రూ.3,849 కోట్లు,పీఎం ఈడ్రైవ్ బస్సుల కోసం రూ.3,000 కోట్లు,జాతీయ రహదారుల విస్తరణ మరియు నిర్మాణాలకు వేల కోట్ల రూపాయల నిధులు కేంద్రం మంజూరు చేసిందని పేర్కొన్నారు.జగిత్యాల-మంచిర్యాల,ఆర్మూర్-జగిత్యాల, జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారులతో పాటు వరంగల్-కరీంనగర్ కారిడార్‌కు కూడా భారీగా నిధులు విడుదలయ్యాయని తెలిపారు.ఇవి కేవలం ప్రకటనలు కాదని,తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన నిదర్శనాలని అన్నారు.



రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,రైతుల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించలేదని శ్రీధర్ ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తోందని,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# భార్య మృతిని తట్టుకోలేక భర్త ఆత్మహత్య

- గొల్లపల్లిలో విషాదం
- వారం వ్యవధిలో దంపతులిద్దరి మృతి

రాజేంద్రనగర్ జూన్ 08 డిడి 9 వార్త



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో విషాద ఘటన జరిగింది. భార్య మరణంతో తీవ్ర మనస్తాపానికి గురైన భర్త ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గొల్లపల్లికి చెందిన అద్దెదుల శుకాపురం శ్రీకాంత్(35) ఉపాధి నిమిత్తం దుబాయ్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 2న అతని భార్య స్వప్న ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందగా,విషయం తెలుసుకున్న శ్రీకాంత్ తన అన్న వినోద్ కుమార్‌తో కలిసి స్వగ్రామానికి చేరుకున్నాడు. భార్య దినవారాలు పూర్తైన అనంతరం సోమవారం ఇంట్లోని గదిలో విశ్రాంతి తీసుకుంటానని చెప్పి వెళ్లిన శ్రీకాంత్,కొద్దిసేపటి తర్వాత గదిలో ఉరివేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. భార్య మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్ర మనోవేదనకు గురై ఈ దారుణ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పేర్కొన్నట్లు సమాచారం. ఘటనపై శంషాబాద్ పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఇసక లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు..

జూన్08 డిడి 9 వార్త వెంకటాపురం.

వెంకటాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బర్లగూడెం గ్రామానికి చెందిన ఉండం లక్ష్మయ్య (70) తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను ఇసుక లారీ ఢీకొనడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం,తరలించినట్లు సమాచారం. అధిక లోడుతో, వేగంతో వందల లారీలు వెంకటాపురం మండలం మీదుగా రోజు తిరుగుతుండడం వలన వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఇసుక లారీల వేగాన్ని కట్టడి చేయాలని కోరుతున్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మాచినేని రవి

**బోనకల్,జూన్ 08,(డీడీ9 వార్త):**




మండల నూతన ఎస్సైగా మాచినేని రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు,ప్రస్తుత ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పొదిలి వెంకన్నను ఖమ్మం విఆర్ కు బదిలీ చేస్తూ సీపీ సునీల్ దత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటివరకు సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఎస్సై పొదిలి వెంకన్న బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కల కొనుగోలులో రాష్ట్రంలో అగ్రగామిగా చింతకాని మండలం

**చింతకాని,జూన్08,(డీడీ9 వార్త):**





నాగులవంచ సహకార సంఘం అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞత సమవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరై.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగెశ్వరావు,రెవిన్యూ శాఖ మత్యులూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి నాయకులు రైతులతో కలిసి పాలాభిషేకం చేసారు .ఈ సందర్బంగా అంబటి మాట్లడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో మొదటగా చింతకాని మండలంలో మొక్కజొన్నల కొనుగొలు కేంద్రాలు ఏర్పటు చేసారు.అని అనుకున్నదాని కంటే అధికంగా పంట దిగుబడి రావటం ,గోదాముల కొరత, హమాలీల సమస్య, లారీలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను అధిగమిస్తూ రాష్ట్ర ప్రబుత్వ పెద్దలు ఎప్పటికపుడు క్షేత్రస్థాయి లో అధికారులకి దిశ నిర్ధేశం చెస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశారని పేర్కొన్నారు. నాగులవంచ చింతకాని సహకార సంఘం మొక్కల కొనుగోలులో అగ్రగామిగా నిలిచినందుకు చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేకేర్ రెడ్డి, సీఈఓ శ్రీనివసరావు,నాగులవంచ సహకార సంఘం అధ్యక్షులు నల్లమోతు శేషగిరి రావు సీఈఓ శ్రీనివసరావు గార్లని అభినందించారు. ఇది రైతులపట్ల ప్రభుత్వనికి ఉన్న విశ్వసనీయత అని , మొక్కజొన్నల కొనుగొలు కేంద్రాల ఏర్పటు చేసి రైతన్నకు అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, కి ,రెవిన్యూ శాఖ మత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు స్థానిక శాసన సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**చింతకాని మండలం లోని మొక్కల కొనుగొలు వివరాలు**

**మొత్తం రైతుల సంఖ్య - 9450**

సహకార చింతకాని, 18 గ్రామాల పరిధిలోని రైతుల సంఖ్య 6700

క్వింటాళ్లు 4,32,960 నాగులవంచ, 8 గ్రామాల పరిధిలోనిమొత్తం రైతుల సంఖ్య 2740 క్వింటాళ్లు 2,33,370 మొత్తం: 6,66,330 క్వింటాళ్లు రైతులకు చెల్లించవలసిన రూ. 159,91,92,000/ నూట యాభై తొమిది కొట్ల తొంబై ఒక లక్ష తొంబై రెండు వేలు సకాలంలో మొక్కలు కొనుగోలు చేసి రైతన్నల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్న ప్రభుత్వం హర్షం వ్యక్తం చెస్తున్న రైతన్నలు ఈ కార్యక్రమంలో నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు కన్నెబోయిన గొపి, గోవిందరావు, పాల్గున్నారు.

# చెరువుల అభివృద్ధి, ప్రభుత్వ భూముల రక్షణపై హైడ్రా దృష్టి పెట్టాలి

- **నేక్నాంపూర్ పెద్ద చెరువు సుందరీకరణకు కృతజ్ఞతలు**
- **చిన్న చెరువు అభివృద్ధి, ఎల్లమ్మ చెరువు భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి**
- **హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను కలసి కోరుతూ కాంగ్రెస్ నేతలు వినతి**



**రాజేంద్రనగర్ జూన్ 8 డిడి 9 వార్త**

నేక్నాంపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం కావడంతో మణికొండ 127,128 డివిజన్ల కాంగ్రెస్ నాయకులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్‌ను కలిసి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.చెరువుల పరిరక్షణ,సుందరీకరణకు హైడ్రా తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ సందర్భంగా నేక్నాంపూర్ చిన్న చెరువు వద్ద సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన డ్రైనేజీ డైవర్షన్ పనులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.మురుగునీటి ప్రవాహాన్ని నిలువరించే చర్యలతో పాటు చిన్న చెరువును కూడా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా సుందరీకరించాలని కోరారు. అలాగే మణికొండ 127వ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సమీప ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శాశ్వత రక్షణ కల్పించాలని కోరారు.చెరువుల సంరక్షణతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జితేందర్, కిరణ్ కుమార్,మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ,పురుషోత్తం, మైనారిటీ నాయకుడు షేక్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముష్కిన్ చెరువు అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపండి

- **రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు కేటాయించేలా కృషిచేయాలి**
- **చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి నార్సింగి బీజేపీ నేతల వినతి**



**రాజేంద్రనగర్,జూన్ 8 డిడి 9 వార్త**

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ముష్కిన్ చెరువు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు మొండె నాగేష్ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ నాయకులు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి నిధుల మంజూరుపై చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముష్కిన్ చెరువు అభివృద్ధి చెందితే నార్సింగి, అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలకు పర్యావరణపరంగా ఎంతో మేలు జరుగుతుందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.చెరువు సుందరీకరణ,నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, భూగర్భ జలాల సంరక్షణతో పాటు స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన,మెరుగైన వాతావరణం కల్పించడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమైనదని వివరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో ప్రత్యేకంగా మాట్లాడి,అవసరమైన నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరారు. బీజేపీ నేతల విజ్ఞప్తిపై,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ప్రజల అవసరాలు,స్థానిక పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,నిధుల సాధనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆంజన్ కుమార్,మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఏ.జైపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు జి.శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు లక్ష్యంగా

# నూతన బోర్ల ప్రారంభం

- **తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ చర్యలు**
- **గ్రామంలో మూడు బోర్లను ప్రారంభించిన సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ**

**బోనకల్,జూన్08,(డీడీ9 వార్త):**

గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు మంచినీటి బోర్లను సోమవారం గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు.

గ్రామంలోని బీసీ కాలనీలో ఆళ్ల వెంకటేశ్వర్లు ఇంటి సమీపంలో ఒక బోరు, మోర్ల రాములు ఇంటి వద్ద మరో బోరు, ఎస్టీ కాలనీలో గుగులోత్ వరాలు ఇంటి సమీపంలో మరో బోరును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యంత ప్రాథమిక అవసరమని, గ్రామంలో ఎక్కడ నీటి కొరత తలెత్తినా వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు.

ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని పేర్కొంటూ, గ్రామంలోని అన్ని కాలనీల్లో నీటి సమస్యలు లేకుండా చూడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి సౌకర్యాల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.



గ్రామస్తులు ఈ బోర్ల ఏర్పాటుతో తమ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో.. గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, తేలూరి రమేష్, నందమూరి సత్యనారాయణ, నాగేశ్వరరావు, వర్డ్ సభ్యులు.. పోటు వెంకటేశ్వర్లు, అంతటి శ్రీను, అంతటి సునీత, జరుపల లావణ్య, తాళ్లూరి జ్యోతి, షేక్ నౌషిన్, మరిదు శేషు, షేక్ మీరా సాహెబ్, ఓరుగు నరసింహారావు, జరపల శివకృష్ణ, షేక్ బాజీ, టైగర్ విజయ్, గుగులోతు స్వామి, గద్దె రామారావు, గంగుల త్రివేణి, జూపల్లి వీరమ్మ, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది నాయకులు, కాలనీ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా బదిలీ పై వచ్చిన జనరల్ అసిస్టెంట్ లను మర్యాద పూర్వకంగా కలిసిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి..

మణుగూరు.జూన్ 08
(డి డి 9వార్త )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి. ఇతర ఏరియాల నుంచి మణుగూరు ఏరియా కు రిక్వెస్ట్ ప్రాతిపదికన కొత్తగా వచ్చిన జనరల్ అసిస్టెంట్ లను ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందించారు. అండర్ గ్రౌండ్ లో సుమారు 12 సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించి ట్రాన్స్ ఫర్ ప్రాతిపదికన ఉపరితల విభాగంలో మణుగూరు ఏరియా కు రావడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు. రిపోర్ట్ పరంగా వారికి అవసరమైన సేవలను ఆయన అందించారు. మొదటి సారిగా ఓపెన్ కాస్ట్ లో పని చేస్తున్న సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియచేశారు. ముఖ్యంగా విధులకు హాజరు కు రాకపోకలు సాగిస్తున్న వాహనాల వేగ నియంత్రణ పాటిస్తూ..

సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించి సకాలంలో విధులకు హాజరు కావాలని ఆయన తెలిపారు. క్వారీలలో డంపర్స్, షావెల్స్, డోజర్స్, గ్రేడర్ ల వంటి పెద్ద పెద్ద మిషనీల దగ్గర పని చేస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అండర్ గ్రౌండ్ విధులకు ఓపెన్ కాస్ట్ విధులకు చాలా వ్యత్యాసం ఉంటుందని ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటించి విధులు నిర్వహించాలని కోరారు. ఏరియా ఉపరితల గనులు , డిపార్ట్ మెంట్ లలో మ్యాన్ పవర్ కొరత ఉండటం మూలంగా పని భారం పెరిగి నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన పై పడుతుందని మ్యాన్ పవర్ ను భర్తీ చేయాలని ఏరియా టి బి జి కె యస్ ఆధ్వర్యంలో యాజమాన్యం కు పలు మార్లు వినతి పత్రం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొత్తగా ఉపరితల విభాగంలోకి ఇతర ఏరియాల నుంచి 100 మందికి పైగా జనరల్ అసిస్టెంట్ లు మణుగూరు ఏరియా కు రావడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు. 2026_27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియాకు నిర్దేశించిన 96 లక్షల 26 వేల టన్నుల ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యానికి కొత్తగా వచ్చిన మ్యాన్ పవర్ ఎంతగానో దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి మాసంలో సత్తుపల్లి, కొత్తగూడెం ఏరియా కు రిక్వెస్ట్ ప్రాతిపదికన వెళ్లేందుకు రీజియన్ కింద యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేయడం జరిగిందని దాని కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులు ఎంతో ఆసక్తి తో ఎదురు చూస్తున్నారని భర్తీ ప్రకటన త్వరితగతిన విడుదల చేయాలని ఆయన తెలిపారు. మ్యాన్ పవర్ కొరత భర్తీ పై దృష్టి సారించిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఏరియాలో పని చేసే కార్మికులతో పాటు కొత్తగా వచ్చే కార్మికులకు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అన్ని రకాలుగా అండ దండగా నిలుస్తుందని టి బి జి కె యస్ అందించే సేవలు ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కొత్తగా వచ్చే 100 మంది జనరల్ అసిస్టెంట్ లలో సోమవారం నాటికి సుమారు 40 మంది జనరల్ అసిస్టెంట్ లు రిపోర్ట్ చేశారని మిగిలిన రిపోర్ట్ చేయవలసిన కార్మికులు రిలీవింగ్ తీసుకొని మణుగూరు ఏరియా జి యం కార్యాలయం కు ఉదయం 11 గంటల లోపే చేరుకునే విధంగా ప్రణాళిక చేసుకొని రావాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్ బొద్దుల ప్రవీణ్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి – ఎంపీడీవో రమాదేవి

- **ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీవో రమాదేవి,సర్పంచ్ జ్యోతి కొండ**
- **ఉన్నత విద్య లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి**
- **ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై అధికారుల దృష్టి**

బోనకల్, జూన్ 08,(డీడీ9 వార్త): :

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అయిన ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని బోనకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రమాదేవి పేర్కొన్నారు. సోమవారం బోనకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండతో కలిసి ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులతో వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన అధికారులు పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయిలు, మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై చర్చించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, పఠన సామర్థ్యాల పెంపుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలలు కేవలం చదువు చెప్పే కేంద్రాలు మాత్రమే కాకుండా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతలను నేర్పించే ఆలయాలుగా ఉండాలని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, ఉపసర్పంచి బానోతు కొండ, పంచాయతీ వార్డు సభ్యులు.. మరిదు శేషు, అంతటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, అంతటి సునీత, షేక్ మీరా సాహెబ్, జరుపల లావణ్య, తాళ్లూరు జ్యోతి, షేక్ నౌషిన్, స్థానికులు టైగర్ విజయ్, షేక్ బాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# స్వతంత్ర సమరయోధులు పుల్లయ్య చిత్రపటానికి నివాళులు

చింతకాని,జూన్08,
(డీడీ9 వార్త):

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు యడ్లపల్లి పుల్లయ్య చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు, నాగులవంచ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, అంబటి లచ్చయ్య, నెల్లూరు రమేష్, సామినేని బాబూరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సామినేని అప్పారావు, ఎల్లంపల్లి సతీష్, నెల్లూరి రమేష్, తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, మద్దినేని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆది శ్రీనివాస్‌కు టీఆర్ఎస్ శ్రీకాంత్ గౌడ్ సవాల్

- **భూ దోపిడీ నిరూపిస్తే రాజీనామా చేస్తావా?**
- **మూసీ నిర్మాణాలపై హైడ్రా చర్యలు ఎక్కడ?**
- **ఆదిత్య బిల్డర్స్‌తో ప్రభుత్వ ఒప్పందాలేమిటి?**
- **కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ డిమాండ్**

హైదరాబాద్,జూన్ 8(డీడీ9 వార్త):

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను విక్రయిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణల నేపథ్యంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ ఆరోపణలను ఖండిస్తూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ ఎస్ ) రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఘాటుగా స్పందించారు.

రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడిన శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ ప్రభుత్వం భూదందాలకు పాల్పడిందని సాక్ష్యాలతో సహా దర్యాప్తు సంస్థలకు అందించేందుకు తెలంగాణ రక్షణ సేన సిద్ధంగా ఉందన్నారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమా అని సవాల్ విసిరారు.

మూసీ నది గర్భంలో ఆదిత్య కన్స్ట్రక్షన్స్ చేపడుతున్న నిర్మాణాలు అక్రమమని గతంలో తమ పార్టీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేసినప్పటికీ, హైడ్రా ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.

పేదలు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్న ఇళ్లను సైతం కూల్చివేసిన ప్రభుత్వం, ఆదిత్య బిల్డర్స్ విషయంలో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. ఆదిత్య బిల్డర్స్‌తో ప్రభుత్వం ఏవైనా ఒప్పందాలు చేసుకుందా అనే విషయాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారారని ఆరోపించిన శ్రీకాంత్ గౌడ్, ఆదిత్య బిల్డర్స్ నుంచి ఎన్ని ప్లాట్లు పొందారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.